చెక్‌డ్యాంలతో నీటి ఎద్దడికి చెక్

- రెండువందల ఎకరాలకు ఫైగా అందుతున్న సాగునీరు
- మరో ఆరింటికి ప్రతిపాదనలు


పెద్దవాగుపై తెప్పలమడుగు చెక్‌డ్యాంలో నిల్వ ఉన్న నీళ్లు


శశిలేరు వాగుపై కొత్తలూరు వద్ద నిర్మించిన చెక్‌డ్యాంలో నిల్వ ఉన్న నీరు


పచ్చగా కళకళలాడుతున్న వరి చేను

పెద్దవూర: మండల పరిధిలో వాగులు ఉన్నా నీటిని నిల్వ చేసుకునే సామర్థ్యం లేకపోవడంతో వర్షాకాలంలో నీరంతా వృథాగాపోయేది. వేసవికాలంలో నీరు లేక వాగులు ఎండిపోయి భూగర్భజలాలు అడుగంటిపోవడంతో బోర్లు సరిగా పోయక యాసంగిలో సాగు చేసిన పంటలు ఎండిపోయేవి. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో మండలంలో చెక్‌డ్యాంలు నిర్మాణానికి ప్రణాళికలు రూపొందించి, నివేదికలు పంపారు. దీంతో మండలంలో రెండు చెక్‌డ్యాంల నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయి. వీటి నిర్మాణం పూర్తికావడంతో చెక్‌డ్యాంల పరిధిలోని గ్రామాల్లో భూగర్భజలాలు పెరిగి సాగునీటికి ఇబ్బంది లేకుండా పోయింది.

రూ.6.47 కోట్లతో నిర్మాణం

2020లో గత ప్రభుత్వం మండలంలోని శిలేరు వాగుపై కొత్తలూరు సమీపంలో రూ. 3.44కోట్లు, గుడిపెల్లి వాగు(పెద్దవాగు)పై తెప్పలమడుగు సమీపంలో రూ.3.03 కోట్లతో రెండు చెక్‌డ్యాంల నిర్మాణానికి రూ.6.47కోట్లు మంజూరు చేసింది. కాగా శిలేరు వాగుపై చేపట్టిన చెక్‌డ్యాం నిర్మాణం 2021లో, తెప్పలమడుగు సమీపంలో పెద్దవాగుపై చేపట్టిన చెక్‌డ్యాం నిర్మాణం 2022లో పూర్తయ్యింది.

భూగర్భ జలాల పెరుగుదల

గతంలో పెద్దవాగు, శిలేరు వాగుల్లో వర్షాకాలంలోనే నీరు ఉండేది. వేసవి వచ్చిందంటే పంటలు కాపాడుకోవడానికి రైతులు భగీరథ ప్రయత్నాలే చేసేవారు. కానీ రెండు వాగులపై నిర్మించిన రెండు చెక్‌డ్యాంలతో ప్రస్తుతం భూగర్భజలాలు పెరిగి బోర్లు పుష్కలంగా పోస్తున్నట్లు స్థానిక రైతులు పేర్కొంటున్నారు.

త్వరలో మరో ఆరు..

శిలేరు వాగుపై తమ్మడపల్లి సమీపంలో ఒకటి, శిర్సనగండ్ల సమీపంలో ఒకటి, చిన్నగూడెం సమీపంలో ఒకటి చొప్పున, గుడిపల్లివాగు(పెద్దవాగు)పై పెద్దవూర గ్రామ సమీపంలో, బట్టుగూడెం గ్రామ సమీపంలో, పెద్దగూడెం గ్రామ సమీపంలో మరో మూడు చెక్‌డ్యాంల నిర్మాణానికి అసెంబ్లీ ఎన్నికల సమయంలో ప్రతిపాదనలు పంపారు. కానీ ఇప్పటి వరకు నిధులు మంజూరు కాలేదు. ఇవి మంజూరైతే మండలంలో మరో వెయ్యి ఎకరాల పైనే సాగులోకి రానున్నాయి. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి ఆరు చెక్‌డ్యాంల నిర్మాణాలకు నిధులు మంజూరు చేయాలని రైతులు కోరుతున్నారు.

రెండు పంటలు సాగుచేస్తున్నాం



పెద్దవాగు పక్కనే మాకు నాలుగు ఎకరాల వ్యవసాయ భూమి ఉంది. కేవలం వర్షాకాలంలోనే వరి పంటను సాగు చేసేవాళ్లం. వేసవికాలంలో నీరు లేక బీడుగా ఉంచేవాళ్లం. చెక్‌డ్యాం నిర్మాణంతో గత సంవత్సరం నుంచి ఏడాదికి రెండు పంటలు సాగు చేస్తున్నాం. చెక్‌డ్యాం నుంచి పైపులైన్ తీసుకుని నీరు పారించుకుంటున్నాం. ఎండిపోయిన బోర్లు సైతం పుష్కలంగా పోస్తున్నాయి.

– నడ్డి వెంకటమ్మ, రైతు, లింగంపల్లి

గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తాం


చింతపల్లి: వెంకటంపేటలో డ్రెయినేజీ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే బాలునాయక్

చింతపల్లి: దేవరకొండ నియోజకవర్గంలోని గ్రామాల మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. సోమవారం చింతపల్లి మండల కేంద్రంతో పాటు మల్లారెడ్డిపల్లి, వెంకటంపేట, కుర్మేడు, కిష్టరాయినిపల్లి, దేవులతండా, వింజమూరు, పోలేపల్లిరాంనగర్, చాకలిశేరిపల్లి, తక్కెళ్లపల్లి గ్రామాల్లో అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ, సీసీ రోడ్ల నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు. గ్రామాల్లోని సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. వేసవి దృష్ట్యా తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ప్రత్యేక చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ కొండూరు భవానీపవన్‌కుమార్, ఎంపీడీఓ సుజాత, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అంగిరేకుల నాగభూషణం, నాయకులు ముచ్చర్ల యాదగిరి, దొంతం సంజీవరెడ్డి, జితేందర్ రెడ్డి, దాసరి శ్రీనివాస్, అంగిరేకుల గోవర్ధన్, నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దైవ చింతనతోనే మానసిక ప్రశాంతత..

చందంపేట: దైవ చింతనతోనే మానసిక ప్రశాంతత చేకూరుతుందని దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్ అన్నారు. సోమవారం చందంపేట మండలంలోని గాగిళ్లాపురం గ్రామంలోని శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయంలో ధ్వజస్తంభ ప్రతిష్ఠాపనోత్సవంలో ఎమ్మెల్యే పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ పార్వతీచందునాయక్, జాలె నర్సింహారెడ్డి, ముక్కమల వెంకటయ్య, కొండ్ర శ్రీశైలంయాదవ్, రజితారామకృష్ణారెడ్డి, గడ్డం వెంకటయ్య, కిన్నెర హరికృష్ణ, బస్వారెడ్డి, కాయితి రాజు తదితరులు పాల్గొన్నారు.

‘చలో సెక్రటేరియట్’ను జయప్రదం చేయాలి

హాలియా: ధూప, దీప నైవేద్య అర్చక సంఘం ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించ తలపెట్టిన చలో సెక్రటేరియట్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు ప్రసాద్‌శర్మ హాలియాలో సోమవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రిని కలుద్దాం.. వినతిపత్రం ఇద్దాం.. వేతనాలు సాధిద్దాం అనే నినాదంతో దూప, దీప, నైవేద్య అర్చకుల ఆధ్వర్యంలో చలో సెక్రటేరియట్ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 400 దేవాలయాల్లో దూప, దీప నైవేద్య పథకం కింద అర్చకులు పనిచేస్తున్నారని, అర్చకులకు కనీస వేతనం, ఉద్యోగ భద్రత కల్పించాలని, కొత్తగా నియామకమైన డీడీఎస్‌ఎస్ అర్చకులకు 7నెలల వేతనాలు చెల్లించాలని, పాత డీడీఎన్‌ఎస్ అర్చకుల పెండింగ్ వేతనాల వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చలో సెక్రటేరియట్ కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న అర్చకులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

గ్రామీణ క్రీడలకు అధిక ప్రాధాన్యం


పెద్దవూర: మాట్లాడుతున్న నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి

పెద్దవూర: గ్రామీణ క్రీడలకు రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తుందని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి అన్నారు. పెద్దవూర మండలం తుంగతుర్తిలో నిర్వహించిన తెలుగు రాష్ట్రాల ఇన్విటేషన్ కబడ్డీ పోటీల్లో గెలుపొందిన వారికి ఆదివారం రాత్రి ఎమ్మెల్యే బహుమతులు అందించి మాట్లాడారు. ఈ పోటీల్లో సూర్యాపేట జట్టు ప్రథమ బహుమతి, హైదరాబాద్‌కు చెందిన సాయి స్పోర్ట్స్ క్లబ్ జట్టు ద్వితీయ బహుమతి, హైదరాబాద్‌కు చెందిన నవశక్తి క్లబ్ జట్టు తృతీయ బహుమతి అందుకున్నారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, మాజీ ఎంపీపీ రమావత్ శంకర్‌నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, గడ్డంపల్లి వినయ్‌రెడ్డి, నర్సింహారావు, ప్రదీప్‌కుమార్, అనిల్, కబడ్డీ అసోషియేషన్ జిల్లా కార్యదర్శి జి. కర్తయ్య, గుంటుక సైదిరెడ్డి, క్రీడల నిర్వాహకుడు పల్లెబోయిన సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

జాతరలు తెలంగాణ సంస్కృతికి ప్రతీక..

మాడుగులపల్లి: జాతరలు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి అన్నారు. మాడుగులపల్లి మండలం పూసలపహాడ్‌లో సోమవారం నిర్వహించిన లింగమంతులస్వామి పండుగకు ఆయన హాజరై ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నేతు మండడి శ్రీధర్‌రెడ్డి, చేపూరి సత్యనారాయణ, గుండెబోయిన పిచ్చయ్య పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పరామర్శ..

గుర్రంపోడ్: మండలంలోని కోయగూరోనిబావి గ్రామంలో ఆదివారం ప్రమాదవశాత్తు జరిగిన అగ్నిప్రమాదంలో ఇళ్లు దగ్ధమైన కుటుంబాలను సోమవారం నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి పరామర్శించారు. బాధితులు ముస్కు శంకర్, ముస్కు భిక్షం, ఎట్టయ్య, కట్ట శంకర్, అమీర్ కుటుంబాలకు ఆర్థికసాయం అందజేశారు. జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి తక్షణ సహాయం అందేలా చూస్తానని హామీ ఇచ్చారు.

విద్యుదాఘాతంతో యువకుడు మృతి

చందంపేట (నేరేడుగొమ్ము): విద్యుదాఘాతంతో ఓ యువకుడు మృతిచెందాడు. వివరాలు.. నేరేడుగొమ్ము మండలం కలకొండతండాకు చెందిన నేనావత్ దేవా (21) హైదరాబాద్‌లో ప్రైవేట్ ఉద్యోగం చేస్తూ అక్కడే నివసిస్తున్నాడు. రెండు రోజుల క్రితం స్వగ్రామంలో జరిగిన ఓ శుభకార్యానికి హాజరై తిరిగి హైదరాబాద్‌కు వెళ్లేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నాడు. సోమవారం దుస్తులు దండెంపై ఆరేస్తుండగా విద్యుదాఘాతానికి గురై మృతిచెందాడు. ఈ ఘటనపై పోలీసులకు సమాచారం ఇచ్చినట్లు మృతుడి బంధువులు తెలిపారు.

బంజారాల ఐక్యత చాటాలి


మాట్లాడుతున్న ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ అర్బన్: రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 24న అధికారికంగా నిర్వహించే సంత్ సేవాలాల్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించి బంజారాల ఐక్యతను చాటాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. సోమవారం మిర్యాలగూడ పట్టణంలోని ఆర్డీఓ కార్యాలయంలో బంజారా పెద్దలు, ప్రముఖులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సేవాలాల్ జయంతి వేడుకల్లో నియోజకవర్గంలోని గిరిజన సోదరులు అధిక సంఖ్యలో పాల్గొని రాజకీయాలకతీతంగా ఐక్యతను చాటి చెప్పాలని పిలుపునిచ్చారు. ఆర్డీఓ చెన్నయ్య, డీసీసీ అధ్యక్షుడు కేతావత్ శంకర్‌నాయక్, స్కైలాబ్‌నాయక్, ఎంపీపీ బాలాజీనాయక్, హతీరాంనాయక్, రవితేజ, రతన్ సింగ్‌నాయక్, చిట్టిబాబునాయక్, దశరథనాయక్, నాగునాయక్, మాన్యనాయక్, సిద్ధునాయక్, అశోక్ నాయక్, శ్రీనునాయక్ తదితరులున్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం


ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పిట్టలగూడెం జెడ్పీహెచ్‌ఎస్ 2006-07 బ్యాచ్ విద్యార్థులు

గుర్రంపోడు: మండలంలోని పిట్టలగూడెం జెడ్పీహెచ్‌ఎస్ 2006-07 బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు సోమవారం పాఠశాలలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో కలుసుకున్నారు. చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుని ఆనందంగా గడిపారు. తమకు చదువు చెప్పిన గురువులను సత్కరించారు. కార్యక్రమంలో నాటి గురువులు అయిటిపాముల యాదగిరి, కె. విష్ణువర్ధన్‌రెడ్డి, వి. పులిరాజు, వి. శ్రీనివాసులు, బి. యాదగిరిరెడ్డి, కత్తి యాదగిరిరెడ్డి, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

పరీక్షలపై ఆసక్తి పెంచాలి


విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేస్తున్న సైకాలజిస్ట్ కరీం

దేవరకొండ: పరీక్షల సమయంలో విద్యార్థుల్లో ఏర్పడే మానసిక ఒత్తిడిని తగ్గించి పరీక్షల పట్ల ఆసక్తిని పెంచాలని తెలంగాణ సైకలాజికల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు, సీనియర్ సైకాలజిస్ట్ ఎంఏ కరీం అన్నారు. సోమవారం దేవరకొండ పట్టణంలోని వైష్ణవి ఫంక్షన్‌హాల్‌లో వివిధ పాఠశాలల విద్యార్థులకు నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. తల్లిదండ్రులు తగు జాగ్రత్తలు తీసుకుంటూ పరీక్షల సమయంలో తమ పిల్లలు ఒత్తిడికి గురికాకుండా చూడాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు మెమొరీ కాంటెస్ట్ నిర్వహించి ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందించారు. అనంతరం ప్రముఖ ఇంద్రజాలికుడు రామకృష్ణ నిర్వహించిన మ్యాజిక్ షో ఆకట్టుకుంది. కార్యక్రమంలో వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా శివాజీ మహారాజ్ జయంతి


మిర్యాలగూడ టౌన్: శివాజీ చిత్రపటానికి పూలమాల వేస్తున్న ఎమ్మెల్యే బీఎల్‌ఆర్ తదితరులు


దేవరకొండ: ర్యాలీలో పాల్గొన్న శివాజీ యువదళ్ నాయకులు


హాలియా: శివాజీ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఆర్య క్షత్రియ సంఘం నేతలు

మిర్యాలగూడ టౌన్: హిందూ వాహిని ఆధ్వర్యంలో సోమవారం మిర్యాలగూడ పట్టణంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ 394వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సాగర్ రోడ్డులో శివాజీ చిత్రపటానికి స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ పూలమాలలు వేశారు. అనంతరం హిందూ వాహిని కార్యకర్తలు భారీ ర్యాలీ నిర్వహించారు. యువత శివాజీ మహారాజ్ స్ఫూర్తితో ముందుకు సాగాలన్నారు. కార్యక్రమంలో ఆర్‌ఎస్‌ఎస్ జిల్లా కార్యనిర్వాహక బంటు జనార్దన్, హిందూ వాహిని జిల్లా అధ్యక్షుడు పెద్దబోయిన రామకృష్ణ, పట్టణ అధ్యక్షుడు పందిరి మహేష్, ఆర్‌ఎస్‌ఎస్, హిందూ వాహిని, ఏబీవీపీ నాయకులు పందిరి మధు, రాజేష్, ఉదయ్, నాగరాజు, అజయ్, పరమేష్, బాలకృష్ణ, షఫీ, జగన్, శివ, నరేష్, రామకృష్ణ, అనిల్, బీజేపీ నాయకులు రేపాల పురుషోత్తంరెడ్డి, హన్మంతరెడ్డి, రతన్‌సింగ్‌నాయక్, వనం మదన్‌మోహన్, చిల్లంచర్ల అభి, సీతారాంరెడ్డి, కాంగ్రెస్ స్కైలాబ్‌నాయక్, నూకల వేణుగోపాల్‌రెడ్డి తదితరులున్నారు.

బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో..

మిర్యాలగూడ పట్టణంలోని బీసీ హాస్టల్‌లో ఛత్రపతి శివాజీ జయంతి వేడుకల సందర్భంగా శివాజీ చిత్రపటానికి బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సంఘం పట్టణ అధ్యక్షుడు బంటు వెంకటేశ్వర్లు, నాయకులు గిరి, మున్నా, లోకేష్, రవి, లక్ష్మీనారాయణ, శ్రీకాంత్, కార్తీక్, వంశీ, వెంకటేష్, శివ, కోటి, శ్రీరాం, సాయిరాం తదితరులున్నారు.

అడవిదేవులపల్లిలో..

అడవిదేవులపల్లి: ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా అడవిదేవులపల్లి మండల కేంద్రంలో సోమవారం హిందూవాహిని ఆధ్వర్యంలో బైక్ ర్యాలీలు నిర్వహించారు. శివాజీ మహారాజ్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో హిందూవాహిని నాయకులు బైరు రవీచందర్, రమేష్, దాస్, బీజేపీ మండల అధ్యక్షుడు పెద్దింటి ఏడుకొండలు, కూరాకుల రవీందర్, చిత్తల పరమేష్, నాగరాజు, సైదయ్య, వినయ్ తదితరులున్నారు.

‘ఛత్రపతి’ ఆశయాలు యువతకు ఆదర్శం..

హాలియా: ఛత్రపతి శివాజీ ఆశయాలు నేటి యువతరానికి ఆదర్శం కావాలని ఆర్యక్షత్రియ కుల సంఘం అధ్యక్షుడు ముజ్జా శ్రీహరి, సీనియర్ నాయకులు కాశే మస్తాన్‌రావు, ముజ్జా నారాయణ, మురళీకృష్ణ అన్నారు. ఆర్యక్షత్రియ సంఘం ఆధ్వర్యంలో సోమవారం హాలియా పట్టణంలో ఛత్రపతి శివాజీ 394వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన సెంటర్‌లో ఉన్న శివాజీ విగ్రహానికి వారు పూలమాల వేశారు. ఛత్రపతి శివాజీ దేశానికి చేసిన సేవలు ఎనలేనివని కొనియాడారు. అనంతరం ఆర్య క్షత్రియ సంఘం నాయకులు హాలియా పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్యక్షత్రియ సంఘం నాయకులు గాయకవాడ సీతారాంబాబు, చిందే లక్ష్మణ్‌రావు, చిందే గోవింద్, ముజ్జా మాల్యాద్రి, తరితే బ్రహ్మయ్య, వెంకటనారాయణ, చిందే వెంకటేశ్వర్లు, గాయకవాడ వెంకటరావు, ముజ్జ ప్రసాద్, ముజ్జ కొండలరావు, గాయకవాడ దేవేందర్, కాశే హజరత్, ఆర్‌ఎస్‌ఎస్ వక్త మురళీకృష్ణ శర్మ, కోటి, కృష్ణ తదితరులు ఉన్నారు.

త్రిపురారంలో..

త్రిపురారం: మండలంలోని పెద్దదేవులపల్లి గ్రామంలో హిందూ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భగా ఛత్రపతి శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గ్రామ వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో కొప్పు సోమయ్య, చందనబోయిన కోటేష్, కోరెపల్లి రవి, అంబటి భూషయ్య, అంబటి మహేష్, గుండెబోయిన మహేష్, సింగం శంకర్, సింగ్ సాయి, వినయ్, కొండేటి సైదులు, నాగేందర్, బ్రహి మహేష్, మణి తదితరులు పాల్గొన్నారు.

దేవరకొండలో..

దేవరకొండ: ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలను సోమవారం శివాజీ యువదళ్ దేవరకొండ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని మార్కెట్ యార్డు నుంచి ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పలువురు వక్తలు మాట్లాడారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నల్లగొండ విభాగ్ ప్రచారక్ కాసం సత్యనారాయణ హాజరై ప్రసంగించారు. కార్యక్రమంలో సంఘచాలక్ తాడిశెట్టి సుదర్శన్, గడ్డం శివ, నేతాళ్ల వెంకటేష్, సంపంగి సైదులు, హరికృష్ణ, కర్నాటి సురేష్, గుండాల అంజయ్య, పున్న వెంకటేష్, చొల్లేటి భాస్కరాచారి, పొట్ట మురళి, గణేశ్, ఆదిత్య, కిరణ్ తదితరులున్నారు.

ప్రజాసంఘాల ఆధ్వర్యంలో..

ప్రజాసంఘాల ఆధ్వర్యంలో సోమవారం దేవరకొండ పట్టణంలో ఛత్రపతి శివాజీ ఛత్రపతి శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో డాక్టర్ ఏకుల రాజారావు, కంబాలపల్లి వెంకటయ్య, ఎర్ర ఆంజనేయులు, అందుగుల వెంకటయ్య, పండ్ల రఘురాములు తదితరులున్నారు.

చందంపేటలో..

చందంపేట: నేరెడుగొమ్ము మండలంలోని పెద్దమునిగల్ గ్రామంలో ఛత్రపతి శివాజీ జయంతి సందర్భంగా సోమవారం మండల కాంగ్రెస్ నాయకుడు జమాల్‌పురి విజయుడు ఆధ్వర్యంలో శివాజీ విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో అంజి, రజనికుమార్, నాగరాజు, హన్మా, ప్రవీణ్, వాల్య తదితరులు పాల్గొన్నారు.

కొండమల్లేపల్లిలో..

కొండమల్లేపల్లి: ఛత్రపతి శివాజి మహారాజ్ జయంతి సందర్భంగా సోమవారం కొండమల్లేపల్లి మండల కేంద్రం లోని నల్లగొండ రోడ్డులోని పాత ఊరిలో గల అభయాంజనేయస్వామి దేవాలయం నుంచి శోభాయాత్ర నిర్వహించారు. కార్యక్రమంలో కుంభం యాదగిరిగౌడ్, ఎండీ జహీర్, బోడ కృష్ణ, కొత్త అఖిల్, భరత్ తదితరులు పాల్గొన్నారు.


త్రిపురారం: ఛత్రపతి శివాజీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న యువత


కొండమల్లేపల్లి: శివాజీ మహారాజ్ ర్యాలీలో పాల్గొన్న ప్రజలు


మిర్యాలగూడ పట్టణంలో ర్యాలీలో పాల్గొన్న యువత

ఎండిన పొలాల పరిశీలన


యాద్గార్‌పల్లిలో ఎండిన పంట పొలాలను పరిశీలిస్తున్న రైతు సంఘం నాయకులు

మిర్యాలగూడ అర్బన్: మండలంలోని యాద్గార్‌పల్లిలో సోమవారం రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో బోరుబావుల కింద ఎండిన పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా నాయకుడు బంటు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. భూగర్భజలాలు అటుగంటడంతో బావుల్లో నీరు లేక వరి పొలాలు ఎండిపోతున్నాయని అన్నారు. ప్రభుత్వం స్పందించి నాగార్జునసాగర్ ఎడమ కాలువ ద్వారా పదిరోజుల పాటు నీరు వదలాలని కోరారు. ఇప్పటికే ఎండిపోయిన పంటలకు నష్టపరిహారం ఇవ్వాలని అన్నారు. ఆయన వెంట గువ్వల అంజయ్య, పురుశోత్తం, రామస్వామి తదితరులున్నారు.

మిర్యాలగూడలో ‘సోనోవిజన్’ షోరూం ప్రారంభం


సోనోవిజన్ షోరూం ప్రారంభోత్సవంలో పాల్గొన్న పొట్లూరి భాస్కర్‌మూర్తి తదితరులు

మిర్యాలగూడ: పట్టణంలోని సాగర్ రోడ్డు వైష్ణవి గ్రాండ్ వద్ద సోమవారం సోనోవిజన్ షోరూంను ఆ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ పొట్లూరి భాస్కర్‌మూర్తి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వేగంగా అభివృద్ధి చెందుతున్న మిర్యాలగూడ పట్టణంలో సోనోవిజన్ షోరూం ప్రారంభించామని, కొనుగోలుదారులకు తక్కువ ధరకు గృహోపకరణాలు, ఎలక్ట్రానిక్ వస్తువులు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలు కంపెనీల బ్రాంచ్ మేనేజర్లు, సేల్స్ మేనేజర్లు పాల్గొన్నారు.

సేవాలాల్ జయంతి వేడుకలు

చింతపల్లి: మండలంలోని వింజమూరు, దేవులతండాలో సోమవారం నిర్వహించిన సేవాలాల్ జయంతి వేడుకల్లో భాగంగా గిరిజనులు ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వాంకుడావత్ బాల్‌సింగ్, బిచ్చానాయక్, రాజునాయక్, కొండల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

పెద్దఅడిశర్లపల్లి: మండలంలోని అంగడిపేట ఎక్స్ రోడ్ వద్ద గల సబ్‌స్టేషన్‌లో మరమ్మతులు చేస్తున్న నేపథ్యంలో మంగళవారం సబ్‌స్టేషన్ పరిధిలోని గ్రామాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనున్నట్లు ఏఈ కావ్య సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 7గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

మిర్యాలగూడ ఎంవీఐగా వీరస్వామి


వీరస్వామి

మిర్యాలగూడ: మిర్యాలగూడ మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్‌గా వీరస్వామి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఎంవీఐగా పనిచేస్తున్న శ్రీనివాస్‌రెడ్డి రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నంకు బదిలీ కాగా.. నారాయణపేట్ జిల్లా ఇన్‌చార్జి ఆర్టీఓగా పనిచేస్తున్న వీరస్వామి బదిలీపై మిర్యాలగూడకు వచ్చారు.

తహసీల్దార్ బాధ్యతల స్వీకరణ


కిరణ్‌కుమార్

గుర్రంపోడు: మండల తహసీల్దార్‌గా కిరణ్‌కుమార్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన వికారాబాద్ జిల్లా కలెక్టరేట్‌లో పనిచేస్తూ బదిలీపై ఇక్కడకు వచ్చారు.

బాధ్యతలు స్వీకరించిన మాడుగులపల్లి ఎంపీడీఓ


ఎంపీడీఓ తిరుమలస్వామిని సత్కరిస్తున్న ఎంపీపీ శ్రీవిద్యరాజు

మాడుగులపల్లి: మాడుగులపల్లి ఎంపీడీఓగా కీలుబట్ల తిరుమలస్వామి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పనిచేసిన దండ జితేందర్‌రెడ్డి ఇటీవల జరిగిన బదిలీల్లో యాదాద్రి భువనగిరి జిల్లాలోని వలిగొండ మండలానికి వెళ్లారు. వికారాబాద్ జిల్లా దౌల్తాబాద్ ఎంపీడీఓగా పనిచేస్తున్న తిరుమలస్వామి ఇక్కడికి వచ్చారు. ఈ సందర్భంగా ఎంపీపీ పోకల శ్రీవిద్యరాజుతో పాటు కార్యాలయం సిబ్బంది నూతన ఎంపీడీఓకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించారు.

విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ


సైకిళ్లు పంపిణీ చేస్తున్న రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్ అచ్చంపేట సభ్యులు

డిండి: మండల పరిధిలోని కందుకూర్ జెడ్పీహెచ్‌ఎస్ విద్యార్థులకు రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్, అచ్చంపేట ఆధ్వర్యంలో సోమవారం ఉచితంగా 77 సైకిళ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు సంతోష్‌రెడ్డి, ఉపాధ్యాయులు శ్రీనివాసులు, గణేష్, ట్రస్ట్ సభ్యులు గోపాల్, అచ్చయ్య, వెంకటేష్, యాదయ్య, విష్ణు, సుమతి, సంధ్య, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

షిర్డీ సాయిబాబా ఆలయ వార్షికోత్సవం

మిర్యాలగూడ టౌన్: మిర్యాలగూడ మండలం వెంకటాద్రిపాలెం గ్రామ పంచాయతీలో గల షిర్డీ సాయిబాబా ఆలయం 22వ వార్షికోత్సవం సోమవారం అంగరంగా వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సాయిబాబాకు అభిషేకాలు, అష్టోత్తరాలతో ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ప్రధాన ధర్మకర్తలు గుండప్పనేని మాధవరావు-మణి దంపతుల ఆధ్వర్యంలో సాయి కీర్తనలతో భజన నిర్వహించారు. అనంతరం అన్నదానం చేశారు. కార్యక్రమంలో వాసు, సతీష్, నాగమణి, దుర్గాప్రసాద్, వాణి తదితరులున్నారు.

పెండింగ్ మెస్ చార్జీలు విడుదల చేయాలి

మిర్యాలగూడ టౌన్: రాష్ట్రంలోని బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ హాస్టళ్లలో ఉంటున్న విద్యార్థులకు పెండింగ్‌లో ఉన్న మెస్ చార్జీలను ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ డిమాండ్ చేశారు. సోమవారం మిర్యాలగూడ పట్టణంలోని సంఘం కార్యాలయంలో నిర్వహించిన బీసీ యువజన సంఘం ముఖ్యుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు ఇవ్వకుండా తీవ్ర ఇబ్బందులకు గురిచేసిందని ఆరోపించారు. సమావేశంలో పాలగాని వెంకటేష్‌గౌడ్, శ్రీనివాస్, మురళీయాదవ్, నర్సింహ, గంగాధర్, రాములుగౌడ్, నరేష్, రాము, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.